విశాలాంధ్ర నంద్యాల

www.visalaandhra.com

కర్నూలు, సోమవారం 02, జనవరి 2023

ప్రజా సమస్యలను వెలికి తీసే పత్రిక విశాలాంధ్ర

విశాలాంధ్ర - నందికొట్కూరు : ప్రజా సమస్యలను వెలికి తీసి పరిష్కారానికి

కృషిచే సే పత్రిక విశాలాంధ్ర అని నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఎమ్మెల్యే ఆర్థర్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ సుకర్మియా విశాలాంధ్ర దినపత్రిక 2023 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఎక్కడ సమస్య ఉంటే అక్కడ ప్రత్యక్షమై నిరంతరం పేద ప్రజల పక్షాన నిలుస్తూ ఎప్పటికప్పుడు వారి సమస్యల పరిష్కారానికి దోహదపడే ఏకైక జాతీయ పత్రిక విశాలాంధ్ర అని ఆయన అన్నారు. ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉంటూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే పత్రిక విశాలాంధ్ర అని అన్నారు. అంతేగాక స్వాతంత్ర ఉద్యమంలో విశాలాంధ్ర కీలకపాత్ర పోషించిందన్నారు. నూతన సంవత్సరంలో విశాలాంధ్ర జాతీయ పత్రిక పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ ఇంకా ముందుకు వెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర నందికొట్కూరు విలేకరి చిన్న ఆంజనేయులు నందికొట్కూరు మాజీ సింగిల్ విండో చైర్మన్ చందమాల బాలస్వామి, వైసిపి నాయకులు శివానందరెడ్డి, సీతా రాముడు, వెంకటస్వామి, సుధాకర్ రెడ్డి, మహేష్, గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అవుకు జలాశయంలో జలవిహారం ఆహ్లాదకరం

విశాలాంధ్ర-అవుకు : చుట్టూ అందమైన కొండలు, మధ్యలో జలాశయం అందులో బోటు ప్రయాణం పర్యాటకులకు ఓ అనిర్వచనీయమైన అను భూతిని మిగులుస్తుంది. అవుకు జలాశయం వద్ద ఆంధ్రప్రదేశ్ టూరి జం శాఖ వారు ఏర్పా టు చేసిన బోటింగ్ కేంద్రం నూతన

సంవత్సరం సందర్భంగా ఆదివారం పర్యాటకులతో కిటకిటలాడింది. అవుకు ప్రాంత రైతుల కోసం నాడు అవుకు ప్రాంతాన్ని పాలించిన నల్ల తిమ్మరాజు 1538 వ సంవత్సరంలో అవుకు చెరువు నిర్మించాడు. ఈ చెరువు వలన వందలాది ఎకరాల్లో రైతులు వరి పంటను సాగు చేస్తున్నారు. అందువలనే తిమ్మరాజు చెరువు అని పిలుస్తారు. ఈ ప్రాంత రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర రెడ్డి, నాటి శాసనసభ్యులు చల్లా రామకృష్ణారెడ్డి కృషివలన అవుకు చెరువును నాలుగు టీఎంసీల సామర్థ్యం గల రిజర్వాయర్ గా మార్చడం జరిగింది. దివంగత ఎమ్మెల్సీ చల్లా రామకృష్ణారెడ్డి అవుకు ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో పర్యాటకుల జలవిహా రనికి అవసరమైన బోటింగ్ కేంద్రాన్ని 2018లో ఏర్పాటు చేశారు. పర్యాటకుల కోసం ఐదు మంది జలవిహారం చేసేందుకు వీలుగా స్పీడ్ బోటు, కుటుంబ సభ్యులతో జలవిహారం చేసేందుకు సికార బోటు, హ్యాపీ హాలిడే బోట్లు కలవు. పర్యాటకులు విడిది కోసం గెస్ట్ హౌస్ రెస్టారెంట్లను నిర్మించారు. అవుకు పర్యాటక కేంద్రానికి 12 కిలోమీటర్ల దూరంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన బెలూమ్ గుహలు ఉండడంతో పర్యాటకులకు సెలవు రోజుల్లో ఒక రోజు కుటుంబ సభ్యులతో ఆహ్లాద వాతావరణంలో గడిపేందుకు అనువుగా ఉంటుంది. పర్యాటకుల కోసం చైనీస్, తందూరి, ఇండియన్ వంటకాలతో కూడిన రెస్టారెంట్ ను, చిన్నపిల్లల కోసం ఆట వస్తువులు, కూల్‌డ్రింక్స్, స్నాక్స్‌తో కూడిన ఐస్ క్రీమ్ పార్లర్ ఏర్పాటు చేసి నట్లు పర్యాటక కేంద్రం నిర్వాహకుడు శ్రీనివాస నాయుడు తెలిపారు. ప్రతి రోజూ 100 నుండి 200 వరకు పర్యాటకులు వస్తూ ఉంటారని, సెలవు రోజులలో 400 నుండి 500 వరకు పర్యాటకులు వస్తూ ఉంటారని తెలిపారు.

ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

విశాలాంధ్ర - డోన్ : పట్టణంలో ఉల్లాసంగా న్యూ ఇయర్ వేడుకలను జరుపుకున్నారు. ప్రధానంగా సిపిఐ కార్యాలయం, టిడిపి ఇన్చార్జి సుబ్బారెడ్డి ఇంటి దగ్గర, మధు ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్సీ కె ప్రభాకర్ సందర్శకు లతో కిటకిటలాడింది. వైసిపి ఎమ్మెల్యే రాజారెడ్డి లేకపోవడంతో అక్కడ జనాల తాకిడి కనిపించ లేదు. సిపిఐ కార్యాలయం దగ్గర సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.

రామాంజనేయులు, నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు నూతన సంవత్సర వేడుకలను కేక్ కట్ చేసి జరుపుకు న్నారు. అదేవిధంగా గ్రామ శాఖల నుండి ఓబులా పురం, ఎద్దుపెంట, మిద్దెపల్లి, తాడూరు, రామదుర్గం, దొరపల్లి, లక్ష్మం పల్లి, కొచ్చేరువు, కన్నపకుంట, తిమ్మాపురం,ఉడుములపాడు శాఖలో నుంచి అధిక సంఖ్యలో నాయకులు వచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రాధాకృష్ణ, కౌన్సిలర్ సుంకయ్య, మోటా రాముడు, సిపిఐ మండల కార్యదర్శి పులి శేఖర్, పట్టణ కార్యదర్శి నారాయణ, కృష్ణగిరి మండల సహాయ కార్యదర్శి, సర్పంచ్ జె.రవి మోహన్, ప్యాపిలి మండల కార్యదర్శి వెంకటేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, సిపిఐ ప్రజా సంఘ నాయకులు లక్ష్మీ నారాయణ, చిన్న రంగన్న, వరదరాజు,అబ్బాస్, పుల్లయ్య, గౌండ బాష, రామ్మోహన్, ప్రతాప్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.కిటకిటలాడిన సుబ్బారెడ్డి ఇల్లు.... టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి సుబ్బారెడ్డి ఇంటిదగ్గర జన సందోహం కనిపించింది. నియోజకవర్గంలోని ప్యాపిలి, బేతంచెర్ల, డోన్ మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని పులబోకెలిచ్చి శుభకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఎమ్మెల్సీ కె ప్రభాకర్ మధు ఫంక్షన్ లో న్యూ ఇయర్ వేడుకలను జరుపుకున్నారు. వైసీపీ కార్యాలయం దగ్గర ఎమ్మెల్యే రాజారెడ్డి లేకపోవడంతో నాయకులు కార్యకర్తలు పెద్దగా కనిపించలేదు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల : మండలంలోని ఆయా పార్టీ కార్యాలయలకు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని అభిమానులు, కార్యకర్తలు ఆదివారం పోటెత్తారు.తమ అభిమాన నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు ఆయా గ్రామాల నుండి గ్రామ నాయకులు, కార్యకర్తలు మండల కేంద్రానికి తరలివచ్చారు.స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయం నందు జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డికి నాయకులు,కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చి పూలమాలలు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి తమ అభిమానాన్ని చాటుకున్నారు.మండల కన్వీనర్ అంబటి గురివి రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఎస్వీ కృష్ణారెడ్డి ఎర్రగుడి వెంకటేశ్వర్ రెడ్డి,కంబగిరి స్వామి, నాయకులు పేరం సత్యనారాయణరెడ్డి, లాయర్ మహేశ్వర్ రెడ్డి, ఎస్వి నారాయణరెడ్డి, నంది పాడు గురివి రెడ్డి, అమర్నాథ్ రెడ్డి,జయరామకృష్ణ, చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. చింతలాయపల్లి గ్రామం లోని మండల కన్వీనర్ అంబటి గురివి రెడ్డికి పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. రామ సుబ్బారెడ్డి సేవాసమితి నందు టిడిపి మాజీ జిల్లా ఉపాధ్యక్షుడుపి. వెంకటసుబ్బారెడ్డికి ఆయా గ్రామాల అభిమానులు తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

విశాలాంధ్ర-బనగానపల్లి : 2023 ఆంగ్ల నూతన సంవత్సరాది సందర్భంగా బనగానపల్లె జూనియర్ సివిల్ జడ్జి జే కిషోర్ కుమార్ గారిని బనగానపల్లె సిఐ సుబ్బరాయుడు ఎస్సైలు రామశంకర్ నాయక్ రామాంజనేయరెడ్డి , జగదీశ్వర రెడ్డి పోలీస్ సిబ్బంది కలిసి ఆయనకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. సీనియర్ న్యాయవాదులు ఏం. పరశురాంరెడ్డి, ఏ వెంకటేశ్వర రెడ్డి, అబ్దుల్ ఖైర్, యూసఫ్ హుస్సేన్, ఏం రఘురామిరెడ్డి, తప్పేట వెంకటేశం,అజామ్ హుస్సేన్, ఖాజాహుస్సేన్, జాకీర్ హుస్సేన్, జూనియర్ న్యాయవాదులు ఇర్ఫాన్, విక్రమ్, భాస్కర్, ముజఫర్ హుస్సేన్, రాజాకుల్లాయి, తప్పేట శ్రీనివాస్, రాజశేఖర్ లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్: 2023 నూతన సంవత్సర వేడుకలను పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సర 2023 వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా కేక్ కట్ చేసి టిడిపి నాయకులు కార్యకర్తలు ఒకరికి ఒకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మాజీ ఎమ్మెల్యే బుడ్డా తెలిపారు. ఈ వేడుకల్లో నియోజకవర్గం లోని ఐదు మండలాల నుంచి వేలాది మంది ప్రజలు, తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు బుడ్డా అభిమానులు భారీగా పాల్గొన్నారు.

విశాలాంధ్ర-బనగానపల్లి : బంజారాల హక్కుల కోసం నా చివరి శ్వాస వరకు పోరాటం చేస్తానని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగా ఎస్. వెంకట రమణ నాయక్ పేర్కొన్నారు. ఆదివారం నాడు రాళ్ల కొత్తూరు తాండా చేరుకున్న ఆయనను తాండ ప్రజలు ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాముడు నాయక్, జరుపల కృష్ణుడు నాయక్, మాజీ సర్పంచ్ తీరుపాల్ నాయక్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర - నంద్యాల : పట్టణంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డిలకు పెద్ద ఎత్తున వైకాపా నాయకులు, కార్యకర్తలు వైకాపా కౌన్సిలర్లు పూలమాలలు, బొకేలు, స్వీట్ లతో నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. అలాగే టిడిపి నంద్యాల నియోజకవర్గ ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ ఫరూక్ లను టిడిపి నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ ఇషాక్ భాష, మున్సిపల్ చైర్మన్ మాబునిసాను పలువురు మునిసిపల్ అధికారులు, సిబ్బంది, పుర ప్రముఖులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డిని పలువురు పోలీస్ అధికారులు, సంఘాల నాయకులు కలిశారు. నంద్యాల ఆర్డిఓ శ్రీనివాసులును రెవెన్యూ అధికారులు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కలసి శుభాకాంక్షలు తెలిపారు.

విశాలాంధ్ర - బనగానపల్లి : బనగానపల్లి పట్టణం, గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. డిసెంబర్ 31 రాత్రి మతాలకతీతంగా చిన్న పెద్ద తారతమ్యం లేకుండా కేక్ కట్ చేసుకుని ఒకరి ఒకరు హ్యాపీ న్యూ ఇయర్ విషెస్ చెప్పుకోవడం జరిగింది. అలాగే జనవరి ఒకటిన పలువురు మహిళలు ఆలయాలకు వెళ్లి పూజలు నిర్వహించడం జరిగింది. వైసిపి పార్టీ కార్యాలయం టిడిపి పార్టీ కార్యాలయం స్థానిక ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి అందుబాటులో లేకపోవడంతో కలహీనంగా మారాయి.

విశాలాంధ్ర-చాగలమర్రి : చాగలమర్రిలో ప్రజలు ఆదివారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అర్ధరాత్రి నుండి టపాకాయలు పేలుస్తూ పాత సంవత్సరానికి వీడుకోలు పలికి 2023 కొత్త సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. చాగలమరిలోని రాజకీయ నాయకుల ఇండ్ల వద్ద నూతన సంవత్సర సంబరాలు వైభవంగా జరుపుకున్నారు. రాజకీయ నాయకులను పూల మాలలతో సన్మానించి కేకులు కట్ చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబూలాల్ ఇంటి వద్దకు తెల్లవారుజామున నుండి వైయస్సార్ కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తల,అభిమానులు ప్రజల సందడి అధికంగా కనిపించింది. బాబూలాల్ ఆయన తనయుడు చాగలమర్రి ఉపసర్పంచ్ షేక్ సోహెల్ ను ఆ పార్టీ కార్యకర్తలు అభిమానులు, ప్రజలు పూల మాలలతో ముంచేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. దీంతో వైసీపీ నాయకుడు బాబూలాల్ ఇంటి వద్ద పండగ వాతావరణం నెలకొంది. వైసిపి నాయకులు టోపీ బాషా కోత మిషన్ వద్ద బాబులాల్ తో పాటు మండల వైసీపీ కన్వీనర్ కుమార్ రెడ్డిలు కేకును కట్ చేసి కార్యకర్తలకు అభిమానులకు తినిపించారు. అలాగే రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు, మాజీ సర్పంచ్ అన్సర్ భాష ఇంటి వద్ద తెలుగుదేశం నాయకుల,కార్యకర్తల అభిమానుల సందడి కనిపించింది. ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అన్సర్ భాషను పూలమాలలతో సత్కరించి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. చాగలమర్రిలో మండలాధ్యక్షుడు వీరభద్రుడు, వైసీపీ మండల కన్వీనర్ కుమార్ రెడ్డిల ఇండ్ల వద్ద కూడా వైసిపి నాయకుల కార్యకర్తల అభిమానుల ప్రజల సందడి కనిపించింది. వారిని పూలమాలలు వేసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. గ్రామాల్లో సైతం ప్రజాప్రతినిధుల రాజకీయ నాయకుల ఇండ్ల వద్ద కొత్త సంవత్సర వేడుకలు నిర్వహించారు.దీంతో మండలంలో పండుగలాగా అన్ని కులాల మతాలవారు నూతన సంవత్సర వేడుకలను సుఖసంతోషాలతో జరుపుకున్నారు.

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని విద్యార్థులు తమ తోటి విద్యార్థులకు ఉపాధ్యాయులకు అలాగే అధికారులు తమ ఉన్నతాధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కాగా పట్టణంలోని ప్రజాప్రతినిధుల గృహాలు నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో క్రిక్కిరిసింది.ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే కార్యాలయం వద్ద నూతన సంవత్సరాదిని పురస్కరించుకొని శాసన మండలి విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల నాని కార్యాలయం వద్దవైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కిక్కిరిసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలను బొకేలు ఇచ్చి, పూలమాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గజ్జల రాఘవేంద్ర రెడ్డి, కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, వైకాపా నాయకులు షేక్ బాబూలాల్, నాయబ్ రసూల్, ఆజాద్,అబ్దుల్ సలాం తదితరులు ఉన్నారు.మాజీ మంత్రి భూమా అఖిలప్రియ స్వగృహంలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వచ్చారు. బొకేలు ఇచ్చి పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అన్సర్ భాష, కౌన్సిలర్ హుస్సేన్ భాష, రాము యాదవ్, చాంద్ బాషా నన్నేబై గారి జిలాని, గూడూరు సంజీవ రాయుడు తదితరులు ఉన్నారు.భూమా కిషోర్ రెడ్డి కార్యాలయంలో నూతన సంవత్సర సందర్భంగా తాలూకా బిజెపి బాధ్యులు కిషోర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపేందుకు బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. ఈ సందర్భంగా కిషోర్ రెడ్డికి పూలమాలలు వేసి బొకేలతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎస్వి జగన్మోహన్ రెడ్డి కార్యాలయంలో నంద్యాల పాల డైరీ చైర్మన్ ఎస్ వి జగన్మోహన్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తరలి వచ్చి పూలమాలలు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.కాటన్ బోర్డ్ మాజీ డైరెక్టర్ కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా కాటన్ బోర్డ్ మాజీ డైరెక్టర్ చింతకుంట శ్రీనివాసరెడ్డి (వాసు) కార్యాలయంలో ఆయనను కలిసి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి కార్యాలయంలో వైకాపా సీనియర్ నాయకులు ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా బొకేలు ఇచ్చి పూలమాలలతో సత్కరించారు.

చల్లాకు కుటుంబ సభ్యుల నివాళి

విశాలాంధ్ర - అవుకు : స్వర్గీయ శాసనమండలి సభ్యులు చల్లా రామకృష్ణారెడ్డి రెండవ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు చల్లా ఫామ్ హౌస్ లోనీ సమాధి వద్ద ఆదివారం నివాళులర్పించారు. చల్లా రామకృష్ణారెడ్డి సతీమణి చల్లా శ్రీదేవి ఫామ్ హౌస్ లోనీ చల్లా సమాధి వద్ద చల్లా రామకృష్ణారెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం కుటుంబ సభ్యులు చల్లా రామ కృష్ణారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో ప్రజలు ఇచ్చిన పదవులకైన ప్రభుత్వా లు అప్పజెప్పిన బాధ్యతలకైనా వన్నె తెచ్చిన నాయకుడు చల్లా రామ కృష్ణారెడ్డి అని ఆయన గత స్మృతుల

ను కుటుంబ సభ్యులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు చల్లా సూర్య ప్రకాష్ రెడ్డి, చల్లా రాజశేఖర్ రెడ్డి, చల్లా విజయ భాస్కర్ రెడ్డి, చల్లా అమర్నాథ్ రెడ్డి, వై ప్రభాకర్ రెడ్డి, వై శరన్ కుమార్ రెడ్డి,చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి, చల్లా బృంద, చల్లా పృధ్వి, చల్లా రాధిక మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్టీయు కార్యాలయంలో క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - నంద్యాల : నూతన సంవత్సర సందర్భంగా నంద్యాల జిల్లా

విద్యాశాఖ అధికారి యం అనురాధ ఎస్టీయు కార్యాలయం నందు కేక్ కట్ చేసి, రాష్ట్ర సంఘం రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్లను, ఎస్టీయు డైరీని ఆవిష్కరించి ఎస్టీయు సంఘ చేసే న్యాయమైన సేవలను కొనియాడుతూ, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పాటుపడే సంఘాలకు తమ సహకారం ఎప్పటికి ఉంటుందన్నారు. జిల్లా అధ్యక్షుడు అజాం బేగ్, రాష్ట్ర సహఅధ్యక్షులు యెస్.చంద్రశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇ.వి.గోపాల కృష్ణ, సీనియర్ నాయకులు సుబ్బారాయుడు, జయప్రకాష్,యల్.సుబ్బయ్య, రాష్ట్ర టెక్నికల్ కమిటీ కన్వీనర్ నాగేంద్రకుమార్, శ్రీనివాస రావు, రామిరెడ్డి, నరసింహారావు, నాగేశ్వర్ రెడ్డి, మద్దిలేటి, వీరప్పలు పాల్గొన్నారు.

నేడు ముక్కోటి ఏకాదశి ఉత్సవం

విశాలాంధ్ర-శ్రీశైలం : ప్రముఖశైవ క్షేత్రంగా విరజిల్లుతున్న శ్రీశైల మహా క్షేత్రంలో ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని భ్రమరాంబ మల్లికా ర్జున స్వామి వాళ్లకు ప్రత్యేక ఉత్సవం నిర్వహించడం జరుగుతుందని కార్య నిర్వహణ అధికారి ఎస్. లవన్న తెలిపాడు. సోమవారం నాడు ముక్కోటి ఏకాదశి పురస్కరించుకుని స్వామి వారి ఆలయ ముఖ మండప ఉత్తర ద్వారం నుండి వెలుతులకు తోడుకొని వచ్చి ఆలయ ఉత్తర భాగంలోని రావణ

వాహనంపై ఆశీనులను చేసి స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు .మహా మంగళ హారతి మంగళ వాయిద్యాలు ప్రాతకాల పూజలు అనంతరం రావణ వాహనంపై స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను వేంచింపజేసి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించి గ్రామ నిర్వహిస్తారు తరువాత ఉదయం ఆరు గంటల నుండి భక్తులకు దర్శనానికి అనుమతించడం జరుగుతుందని ఆలయ అధికారులు తెలిపారు.

బాచేపల్లే వాసి మాబుషరీప్‌కు డాక్టరేట్

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ మండలం బాచేపల్లే గ్రామానికి చెందిన మాబు షరీఫ్‌కు కోనేరు లక్ష్మయ్య ఫౌండేషన్ (కేఎ ల్ యూనివర్సిటీ) వారు డాక్టరేట్ ప్రధానం చేశారు.కేఎల్ యూనివర్సిటీలో ప్రధానోపా ధ్యాయులైన డాక్టర్ అశోక్ కుమార్, డాక్టర్ వేణుగోపాలరావు, డాక్టర్ నరసింహారా జుల పర్యవేక్షణలో అంతర్గత నియంత్రణ నమూనాను ఉపయోగించి సమయం ఆల స్యం ప్రక్రియ కోసం బలమైన పి.ఐ.డి కం ట్రోలర్ రూపకల్పన మరియు విశ్లేషణ అనే

శీర్షికపై పరిశోధన జరిపారు. మనం చేసే పనిలో సమయం ప్రధానమైనది. ఈ జనరేషన్లో సమయం,ప్రాముఖ్యత చాలా అవసరం సమయం తగ్గించి పనిని తొందరగా,చాలా నాణ్యతగా చేయడానికి కంట్రోలర్‌ను రూపొందించారు. మాబు షరీఫ్ కు డాక్టరేట్ ప్రధానం చేసి యూనివర్సిటీ వారు అభినందించారు.

రెండు మోటార్ బైక్‌లు ఢీ వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర - రుద్రవరం : రెండు మోటార్ బైకులు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటన లో ఒకరికి తీవ్ర గాయాలైనట్లు గ్రామస్తులు తెలిపారు. ఆదివారం గ్రామస్తుల వివరాల మేరకు అప్పనపల్లి గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు అనే వ్యక్తి రుద్రవరం వైపు వస్తుండగా పెద్ద కమ్మలూరు గ్రామానికి చెందిన వ్యక్తి రుద్రవరం నుండి అప్పనపల్లి వైపు వెళుతున్న క్రమంలో అప్పనపల్లి గ్రామ సమీపంలో ఉన్న తెలుగుగంగ ఉపకాలవ వద్ద రెండు బైకులు ఎదురెదురుగా ఢీ కొనడంతో అప్పనపల్లి గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు అనే వ్యక్తికి తీవ్ర రక్త గాయాలు అయ్యాయి అన్నారు. గాయాల పాలైన వ్యక్తిని ప్రభుత్వ వాహనంలో రుద్రవరం లోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించగా మెరుగైన చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం జరిగిందని వారు తెలిపారు.

అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల: మండలంలోని కనకాద్రి పల్లి గ్రామం నందు అయ్యప్ప స్వామి గ్రామోత్సవాన్ని ఆదివారం స్వామి మాలదారులు ,భక్తులు వైభవంగా నిర్వహించారు. గ్రామ ప్రధాన రహదారులోని అయ్యప్ప స్వామి దేవాలయం నందు ప్రత్యేక పూజలను నిర్వహించారు.గురుస్వాములు చంద్రమౌళి గౌడ్, తిరుమలయ్య ఆధ్వర్యంలో గ్రామోత్సవం నిర్వహించగా ఆయా గ్రామాల నుండి ఆయా గ్రామాల నుండి అయ్యప్ప స్వామి మాలదారులు భారీగా తరలివచ్చారు రామ్మోహన్ రెడ్డి,రాంప్రసాద్,సుబ్బరాయుడు మాలదారులు, భక్తులు పాల్గొన్నారు.

పింఛన్లు తొలగిస్తున్నారు అన్నది అపోహ

విశాలాంధ్ర-ఉయ్యాలవాద: గత వారం రోజులుగా రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ సొమ్మును రద్దు చేస్తోందని పలు పత్రికలు, మీడియా ఛానల్లో వార్తలు రావడంతో లబ్ధిదారుల్లో ఆందోళన నెలకొంది. అయితే గతం కన్నా అధికంగా రూ. 250 పెంచిన సొమ్మును ప్రభుత్వం లబ్ధిదారులకు అందజేసింది. దీంతో పింఛన్ తీసుకున్న

లబ్ధిదారులు పింఛను తొలగిస్తున్నారని అపోహ మాత్రమేనని, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చెప్పాడంటే చేస్తారని, నూతన సంవత్సర కానుక అందజేశారని లబ్ధిదారులు అంటున్నారు. మండలంలోని ఆయా గ్రామ సచివాలయాల పరిధిలో వైసిపి నాయకులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, ప్రజా ప్రతినిధులు పెంచిన సొమ్ముతోరూ.2750లు లబ్ధిదారులకు అందజేశారు.

వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర-ఉయ్యాలవాద: వైకుంఠ ఏకాదశి సందర్భంగా మండలంలోని ఇంజేడు గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఉత్తర ద్వార దర్శనం చేసుకునే భక్తుల కోసం నిర్వాహకులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. సోమవారం ముక్కోటి ఏకాదశి కావడంతో ఆలయంలో భారీకేడ్లు ఏర్పాటు చేశారు. అర్చకులు అనంతయ్య, రమణయ్యలు మాట్లాడుతూ తెల్లవారుజామున స్వామివారికి పంచామృతాభిషేకాలు, విశేష పూజలు నిర్వహించి ఉదయం నాలుగు గంటల నుండి భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్ : నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలంలోని మనవతా నిలయం వృద్ధాశ్రమంలో నూతన సంవత్సరం దినోత్సవం సందర్భంగా శ్రీ ప్రస్థానం సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో మొదట వయో వృద్ధుల ఆరోగ్యం బాగుండాలని ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం వయో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతపురం శ్రీ ప్రస్థానం సేవా సమితి స్థాపకుడు (ప్రెసిడెంట్) పెరుమాళ్ళ వరప్రసాద్ వృద్ధుల స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు. వారు చెప్పిన సమస్యలను తీర్చేందుకు తనవంతు ప్రయత్నం తాను చేస్తానని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో శ్రీ ప్రస్థానం సేవా సమితి కోశాధికారి గూడెం ప్రియంకా, హెల్త్ సూపర్వైజర్ చీకటి విజయలక్ష్మి , బి.సురేష్,దైవ జనురాలు వసంత తదితరులు పాల్గొన్నారు.

పాడిపరిశ్రమ మహిళలకు చీరలు పంపిణీ

విశాలాంధ్ర-రుద్రవరం : నూతన సంవత్సర సందర్భంగా పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న 150 మంది మహిళ కుటుంబాలకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మల్లేశ్వర్ రెడ్డి ఆది వారం చీరలను పంపిణీ చేశా రు. ఆయన మాట్లాడుతూ పాడి పరిశ్రమనే నమ్ముకుని జీవనం సాగిస్తున్న 150 మంది కుటుం

బాలకు 80వేల రూపాయలు విలువచేసే చీరలను ఆనవాయితీగా అంది వ్వడం జరిగిందన్నారు. పాడిపరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని ఆయన అన్నారు.

కొత్త పింఛన్ల పండగ ఎమ్మెల్యే శిల్ప

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : ఆత్మకూరు పట్టణం ఎంపీడీవో

కార్యాలయంలోశ్రీశైల నియోజక వర్గ శాసన సభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి వై. యస్.ఆర్ పెన్షన్ కానుక పించను పెంపు 2750 రూపాయలు పంపిని కార్యక్రమంలో పండగ వాతావరణం నెలకొంది కొత్త పించన్లు మంజూరు చెయ్యడము జరిగింది. ఈ కార్యక్రమంలో సమన్వయ కర్త శిల్పా భువనేశ్వర రెడ్డి ,చైర్మన్ మారుఫ్ ఆసియా ఆత్మకూరు పట్టణ ఆంధ్ర ప్రదేశ్ మైనారిటీ షేక్ కార్పరేషన్ డైరెక్టర్ అంజాద్ భాష కో ఆప్షన్ మెంబర్లు, కౌన్సిలర్ లు, ఎంపీడీవో మోహన్ కుమార్,అధికారులు,నూతనంగా ఎన్నుకోబడిన కన్వీనర్ లు వైయస్ ఆర్ పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

సంక్షేమ పథకాల వారధి వాలంటరీ

విశాలాంధ్ర - అవుకు : ప్రపంచానికి వెలుగునిచ్చే సూర్యుడు కూడా వాతావరణ పరిస్థితులను బట్టి ఒక్కో రోజు ఆలస్యంగా రావోచ్చేమో గాని ఒకటో తారీకు వచ్చిందంటే చాలు అవ్వ తాతలకు అండగా నేనున్నానంటూ ఇంటి ముందు వాలే రెండో సూర్యుడే వాలంటరీ. రాష్ట్ర ప్రభుత్వం అందించే పెన్షన్ నూతన సంవత్సరం సందర్భంగా 2750కు పెంచడంతో అవ్వ తాతలకు, ఒంటరి మహిళలకు, వితంతువులకు, కళాకారులకు,నేతన్నలకు, మత్స్యకారులకు ఇలాంటి లక్షలాది మందికి కొత్త ఏడాది తొలి రోజునే వేడుకల అనిపించింది. వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత సంక్షేమ పథకాల అమలు కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సచివాలయ వ్యవస్థలో అంతర్భాగమే వాలంటరీ వ్యవస్థ. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తీసుకువెళ్లడంలో ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా నిలుస్తూ సంక్షేమ వారదులుగా మారారు వాలంటరీలు. తనకు కేటాయించిన 50 కుటుంబాలకు ఏ అవసరం ఉన్నా నేనున్నానంటూ పెద్ద కొడుకుల భరోసా కల్పిస్తున్నారు వాలంటరీలు. ఒకటవ తేదిన పింఛను అందించే సందర్భంగా వారి కళ్ళలో ఆనందానికి అవధులు లేకుండా ఉన్నాయని కొంతమంది వాలంటరీలు పేర్కొంటున్నారు. గతంలో పెన్షన్ కోసం ఆఫీసుల వద్ద పడి కాపులు కాసే వారమని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న వాలంటరీ వ్యవస్థ వలన సూర్యోదయానికి ముందే పెన్షన్ అందుతుందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు పెన్షన్దారులు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 02, జనవరి 2023

ఘనంగా నూతన సంవత్సరం వేడుకలు

విశాలాంధ్ర - పత్తికొండ : నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండలో స్థానిక చదువుల రామయ్య భవనంలో ఆదివారం 2023

నూతన సంవత్సర వేడుకల ను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, ఉమ్మడి కర్నూలు జిల్లా సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి పి.భీమ లింగప్ప, లకు పార్టీ శ్రేణులు పళ్ళు, పూల మాలలు, దుశ్శాలువులతో శుభాకాంక్షలు తెలిపారు. కొత్తపల్లి సీపీఐ శాఖ, పుప్పాల దొడ్డి సిపిఐ శాఖ ఆధ్వర్యంలో భారీ గజ మాలలతో పార్టీ నేత లను సత్కరించారు. అలాగే వైకాపా కార్యాలయంలో ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, తెదేపా కార్యాలయంలో కేఈ.శ్యాంబాబు కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్ పత్తికొండ, మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, తుగ్గలి మండల కార్యదర్శి సుల్తాన్ , దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గురుదాస్, సిపిఐ పార్టీ ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : ఎన్నో ఏళ్లుగా ఉపాధ్యా

యులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతర పోరాటాలు చేస్తున్న ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను ఎస్టియు జిల్లా కార్యదర్శి నాగేంద్రప్ప ఆధ్వర్యంలో ఆదివారం ఎస్టీయు భవన్లో విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసుకున్న సమావేశంలో రిటైర్డ్ ప్రధా నోపాధ్యాయుడు శివన్న మాట్లాడుతూ ఉపాధ్యాయు లకు డైరీ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి ఉపాధ్యా యుడు ఉపాధ్యాయ సంఘం యొక్క డైరీపై అవగాహన కలిగి ఉండి, వృత్తి పట్ల నిబద్ధత అవసరమ న్నారు. ఈకార్యక్రమంలో ప్రసాద్, శ్రీనివాసులు,అలీ, అహ్మద్, రామాంజ నేయులు,జ్యోతి మూర్తి,హనుమన్న తదితరులున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉద్యమ నాయకులను గెలిపించండి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : మార్చి లో జరుగనున్న శాసనమండలి ఎన్నికలలో ఉద్యమ నేపథ్యము కలిగినటువంటి అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి గెలిపించాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్. తిమ్మన్న విజ్ఞప్తి చేశారు. ఆదివారం స్థానిక సలాం ఖాన్ ఎస్టీయు భవన్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు ఎస్. గోకారి అధ్యక్షతన జరిగింది. హెచ్.తిమ్మన్న మాట్లాడుతూ పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు మరియు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో అభ్యర్థుల అనుభవాన్ని, నేపథ్యాన్ని బేరీజు వేసుకొని

ఓటు వేయాలని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా సిట్టింగ్ ఎమ్మెల్సీ ఎస్టీయూ అభ్యర్థి కత్తి నర్సింహారెడ్డి గత 30 సంవత్సరాలుగా రాష్ట్ర ఉపాధ్యాయ సంఘానికి అధ్యక్షులుగా ప్రధాన కార్యదర్శిగా ఫ్యాప్టో చైర్మన్ గా, ఏపీ జేఏసీ కో చైర్మన్ గా సేవలందించారని అంతేకాకుండా గత ఆరు సంవత్సరాలుగా శాసనమండలిలో విద్య రంగ, ఉపాధ్యాయుల, పాఠశాలల, ఉద్యోగుల, పేద ప్రజల సమస్యల పైన తన గలం నిరంతర వినిపించారని అటువంటి వ్యక్తిని తిరిగి గెలిపించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులందరి పైన ఉందని గుర్తు చేశారు. ఉపాధ్యాయులు కానీ వారు, వ్యాపారస్తులు, ఎన్నారై డాక్టర్లు, ప్రైవేటు విద్యాసంస్థల అధినేతలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలుగా పోటీ చేస్తూ ఉన్నారని అటువంటి వారిపట్ల జాగ్రత్త వహించి ఉపాధ్యా యులుగా పనిచేసి ఉపాధ్యాయుల పాఠశాలల, సమస్యల, పైన పూర్తిగా అవగాహన కలిగినటువంటి అభ్యర్థులను ఎమ్మెల్సీలుగా ఎన్నుకుంటే శాసనమండలిలో ఉపాధ్యాయుల తరఫున సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలియజేశారు. అధికార ప్రభుత్వం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో సాధారణ ఎన్నికల మాదిరిగా ప్రత్యక్షంగా ప్రవేశించి అభ్యర్థులను నిలబెట్టి ప్రైవేటు బోగస్ ఓట్లను విచ్చలవిడిగా నమోదు చేయించారని, బోగస్ ఓట్లతో ఎన్నికలను బుల్డోజు చేసి గెలవాలని ప్రయత్నిస్తు న్నారని, దీనిని ఉపాధ్యాయు లు అందరూ గమనించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా పట్టభద్రులు ఎమ్మెల్సీగా గత 20 సంవత్సరాలుగా అనంతపురం, రాయలసీమ జిల్లాలలో సామాజిక ఉద్యమాలలో ఉన్నటువంటి పోతుల నాగరాజు గారిని ఆదరించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో బోగస్ ఓట్లు తొలగించాలని ఎన్నికల కమిషన్కు అనేకమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ప్రయోజనం లేదని చివరికి హైకోర్టును ఆశ్రయించాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ అధికార దాహానికి ధనబలానికి అంగ బలానికి కండబలానికి ఉపాధ్యాయులు తల ఒగ్గక నీతి నిజాయితీకి మారుపేరైన ఎమ్మెల్సీ శ్రీ కత్తి నరసింహ రెడ్డి గారిని గెలిపించుకుని మరొక మారో శాసనమండలిలో ఉపాధ్యాయుల ప్రాతినిధ్యాన్ని కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : న్యాయమూర్తులకు, న్యాయవాదులకు

సంపూర్ణ సహకారం తోనే కక్షిదారులకు సత్వర న్యాయం అందుతుందని జిల్లా ప్రధాన న్యాయ మూర్తి ఎన్. శ్రీనివాస రావు అన్నారు. ఆదివారం కర్నూలు జిల్లా బార్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన నూతన సంవత్సర కేక్ కటింగ్ అధ్యక్షత వహించిన కర్నూల్ బార్అసోసియేషన్ అధ్యక్షులు ఎమ్మార్ కృష్ణ అధ్యక్షతన వహించారు. దీనికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్.శ్రీనివాసరావు హాజర య్యారు. ముందుగా నూతన సంవత్సర కేకును కట్ చేశారు.ఆయన మాట్లాడుతూ కర్నూలు న్యాయవాదులు రాబోయే సంవత్సరంలో న్యాయ మూర్తులకు సహకరిస్తే కేసులు విచారణలో ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లా ప్రథమ స్థానంలో నిలుస్తుం దన్నారు రాబోయే రోజుల్లో ప్రస్తుతం వస్తున్న సాంకేతికలలో పరిజ్ఞానం అందరూవినియోగించుకొని కేసుల పరిష్కారంలో ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు జిల్లా జడ్జీలు ప్రతిభా దేవి, జి భూపాల్ రెడ్డి, పాండురంగారెడ్డి సునీత, వెంకట్ రమణ సబ్ జడ్జిలు దివాకర్ సిహెచ్ శ్రీనివాసరావు, జూనియర్ సివిల్ జడ్జిలు డి షర్మిల, జోష్నదేవి, కె. భార్గవి, వందన, కళ్యాణిలతోపాటు సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

టిడిపికి అండదండ కార్యకర్తలే

విశాలాంధ్ర - చిప్పగిరి : తెలుగుదేశం పార్టీకి అండదండ కార్యకర్తలేనని

వారికి ఏ కష్టం వచ్చినా వారి వెంటే ఉంటూ పార్టీ బలోపే తానికి కృషి చేయడం జరుగుతుందని ఆలూరు నియోజకవర్గ ఇన్చార్జ్ కోట్ల సుజాతమ్మ అన్నారు. ఆదివారం నియోజకవర్గ కేంద్రమైన ఆలూరు లోని పార్టీ కార్యాలయము నందు నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధికార ప్రతినిధి మనేకుర్తి రాజశేఖర్ ముద్రించిన క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లోనే మొట్టమొదటిగా ఆలూరు నియోజకవర్గం లో తెలుగు దేశం పార్టీ జెండా ఎగరవేయడానికి తెలుగుదేశం పార్టీ ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడుల పని చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

నూతన క్యాలెండర్ ప్రారంభోత్సవం

విశాలాంధ్ర -కర్నూలు : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ నూతన సంవత్సరం 2023 క్యాలెండర్‌ను కర్నూల్ పార్లమెంట్ సభ్యులుడాక్టర్ సంజీవకుమార్ ఆవిష్కరించారు. ఎంపీ మాట్లాడుతూ అన్నిశాఖల ఉద్యోగులు అంకిత భావంతో పనిచేయాలని ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తానని త్వరలో అన్నిసమస్యలు పరిస్కారం అవుతాయిన్నారు. అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మచ్చా నాగరాజు ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి నక్కా రాముడుతో పాటు కర్నూల్ జిల్లా అధ్యక్షులు రఘుపతి ప్రధాన కార్యదర్శి బి. చంద్రశేఖర్ ఉపాధ్యక్షులు మద్దిలేటి,సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు,పద్మావతి,రోస్ ప్రసన్న, కస్తూరిప్రసాద్, సంయుక్త కార్యదర్శులు పుల్లయ్య, అన్నపూర్ణ, మాలిక్ షావాలి,కృష్ణ మూర్తి మొదలైన వారు ఎంపీకి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

వైయస్సార్ పెన్షన్ 2750కు పెంపు

విశాలాంధ్ర - ఆస్పరి : జగనన్న ప్రారంభించిన సంక్షేమ పథకాలలో

వైఎస్ఆర్ పెన్షన్ కానుక పథకం ఎంతో మంది పేదలకు, వృద్ధు లకు, వితంతు వులకు, దివ్యాం గులకు జీవనాధా మైం దని, 2023నూతన సంవత్సరం నుంచి రూ.2,750 కు ప్రభుత్వం పెంచినట్లు సర్పంచ్ మూలింటి రాధమ్మ తెలిపారు. ఆదివారం స్థానిక సచివాలయ కేంద్రం ఆవరణంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించారు. ముందుగా జగన్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కేడీసీసీ డైరెక్టర్ మూలింటి రాఘువేంద్ర, సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్ధన్, మాజీ చైర్మన్ కేశవరెడ్డి లు పాల్గొని మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు పెన్షన్ అందించడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మిగతా రాష్ట్రాల కన్నా ఎంతో ముందుందని తెలిపారు. నేటినుంచి ఏడవ తేదీ వరకు పెన్షన్ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఈ వారోత్సవాలను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎంపి టిసిమహాలక్ష్మి, ఉపసర్పంచ్‌వెంకటేశ్వరమ్మ,సచివాలయం-1కన్వీనర్లు తిమ్మప్ప, కృష్ణారెడ్డి, సచివాలయం-2 కన్వీనర్లు చైర్మన్ కట్టెల గోవర్ధన్, ప్రకాష్,నాగ చేన్నమ్మ,గఫూర్,వీరేష్‌వర్మ,విజయ్‌కుమార్,మహానంది,రాజశేఖర్, రామాంజనేయులు గోవిందరాజులు, వాలంటీర్లు,తదితరులు పాల్గొన్నారు.

టిడిపి పార్టీ గెలుపు కోసం అందరూ కష్టపడాలి

విశాలాంధ్ర-హొళగుంద : వచ్చే ఎన్నికల్లో టిడిపి పార్టీ గెలుపు కోసం అందరూ కష్టపడాలని మాజీ కేంద్రమంత్రి కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి కోరారు. కర్నూల్‌లోని ఆయన నివాసంలో ముద్దట మాగి టిడిపి యువ నాయకుడు తిమ్మారెడ్డి ఆదివారంమర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ టిడిపి నాయకుడు జి.రాం పుల్లయ్య యాదవ్ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ అధికార పార్టీఆగడాలు అధికమయ్యాయని అధికార పార్టీ ఉన్న కూడా ప్రజలకు ఎలాంటి అభివృద్ధి చేయడం లేదని ఆరోపించారు. టిడిపి కార్యకర్తలు నాయకులు సైనికుడుల పనిచేసి టిడిపి పార్టీని అధికారంలోకి తీసుకువస్తే రాష్ట్ర అభివృద్ధితో పాటు ప్రజాసమస్యలు తీరుతాయని అన్నారు. బిజెపి నాయకుడు వెంకట్ రెడ్డి ,టిడిపి నాయకుడు ఉరుకుంద ,నాగరాజు, పోతప్ప ,రామన్న ,సోమప్ప పాల్గొన్నారు.

పోలీస్ అధికారులను కలిసిన ఏఐటీయూసీ యూనియన్

విశాలాంధ్ర - వెల్దుర్తి : వెల్దుర్తి కిష్టగిరి ఏఐటియుసి యూనియన్ నాయకులు

ఆదివారం వెల్దుర్తి సీఐ యుగంధర్‌ను ఎస్సై చంద్రశేఖర్ రెడ్డిని క్రిష్ణగిరి ఎస్సై చంద్రశేఖర్ రెడ్డిని ఏఐటీయూసీ జిల్లా ఆటో యూనియన్ నాయకులు యేసయ్య

సిపిఐ పట్టణ కార్యదర్శి గిరి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ వర్కర్స్ దేవరాజు ఈశ్వరయ్య ఫైట్ బాషా బొమ్మిడిపల్లి శీను చిరంజీవి రత్నపల్లె భాష వర్కర్లు మండల యువజన నాయకులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ కార్యాలయంలో న్యూ ఇయర్ వేడుకలు

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : 2023 న్యూఇయర్ వేడుకలను ఏఐవైఎఫ్

కార్యాలయంలో సిపిఐ, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరుపుకోవడం జరిగింది. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మా రెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు వీరేష్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి కుమారస్వామి లను సిపిఐ పట్టణ కార్యదర్శి సుదర్శన్ ఆధ్వర్యంలో ఏఐవైఎఫ్, ప్రజా సంఘాల నాయకులు గజమాలతో ఘనంగా సత్కరించి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ జిల్లా సభ సభ్యుడు వీరేష్ మాట్లాడుతూ కార్మిక, కర్షక,శ్రామిక,వ్యాపార, అధికారులు,ప్రజలు ఏడదైనా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు యువతకు ఉద్యోగాలు కల్పించి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని డిమాండ్ చేశారు. కరోనా మహమ్మారి పూర్తిస్థాయిలో కనుమరుగయ్యి స్వేచ్ఛ,స్వచ్ఛమైన జీవితాన్ని గడిపేందుకు భగవంతుడు ఆశీర్వదించా లని కోరారు.సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి విజయ్, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి భీమేష్,నాయకులు రమేష్, కొత్తూరు ఈరన్న, నాగరాజు, పుష్ప రాజ్,గోపి,సన్నీ,ఈరన్న,పులి రాజు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న సీఎం

విశాలాంధ్ర-హొళగుంద : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి

పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారంగా వైయస్సార్ వృద్ధాప్య పెన్షన్లను పెంచుతానని చెప్పి 2750 రూపాయలు పెంచి మాట నిలబెట్టుకున్నారని వైకాపా మండల కన్వీనర్ షఫీ ఉల్లా అన్నారు. హొళగుందలో ఆదివారం వైయస్సార్ కొత్త పెన్షన్లను లబ్ధిదారులకు వైకాపా మండల కన్వీనర్ షఫీ ఉల్లా ఎంపీపీ నూర్జహాన్ బి తనయుడు ఈసా వైకాపా నాయకుడు చాకలి లక్ష్మన్న సర్పంచు రంగమ్మ తనయుడు పంప వాలంటరీ నూర్ పంపిణీ చేశారు. కొత్త పెన్షన్లు తోపాటు పాత పెన్షన్లను కూడా వైకాపా నాయకులు పంపిణీ చేశారు. హొళగుంద మండలానికి 262 కొత్తగా వైయస్సార్ పెన్షన్లు మంజూరయ్యాయని ఎండిఓ దాసానాయక్ తెలిపారు మండలంలో ఆయా గ్రామాల్లో కొత్త పెన్షన్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. కొత్త పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో వైకాపా నాయకులు వాలంటీర్లు గ్రామ సచివాలయం కన్వీనర్లు అధికారులు సర్పంచ్లు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

తైక్వాండో క్రీడాకారులకు కలెక్టర్ అభినందన

విశాలాంధ్ర - కర్నూలు : రాష్ట్రస్థాయిలో మెడిల్స్ సాధించిన తైక్వాండో క్రీడాకారులకు కలెక్టర్ పి.కోటేశ్వరరావు ఆదివారం అభినందించారు. ఈనెల అండర్ 19 క్రీడాకారులకు డిసెంబర్ లో 26 నుంచి 28వరకు కడపజిల్లా రైల్వే

కోడూరులో తైక్వాండో పోటీల్లో కర్నూలుకు చెందిన జి.షబ్బీర్‌హుస్సేన్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన ఎస్.ఫహీమ్ బ్రాంజ్ మెడల్, ఎం.రాధిక బ్రాంజ్‌మె డల్, అండర్ 17 విభాగంలో డిసెంబర్‌లో 28 నుంచి 30 వరకు నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో జరిగిన 66వ రాష్ట్ర స్థాయి స్కూల్‌గేమ్స్ పోటీల్లో ఎంజి. వికాస్ రాజ్‌సిల్వర్‌మెడల్, ఎం.తరుణేశ్వర్ బ్రాంజ్ మెడల్ సాధించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న డి.సుగంధిని, ఎంజి.విజిత, బాలుర విభాగంలో భరత్, సౌమిత్ లకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కలెక్టర్ క్యాంపు కార్యాయంలో కలిసిన క్రీడాకారులను, తైక్వాండో కోచ్ జి.షబ్బీర్‌హుస్సేన్‌ను కలెక్టర్ పి.కోటేశ్వరరావు అభినందించి మెడిల్స్, సర్టిఫికెట్లను అందజేశారు.ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పాల్గని జిల్లాకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.డిఇఒ రంగారెడ్డి, స్కూల్‌గేమ్ సెక్రెటరీ జి.జోసఫ్ లక్ష్మయ్య అభినందించారు. ప్రజాశక్తి మేనేజర్ టి.నరసింహా, ఎడిషన్ ఇన్‌ఛార్జి పి.చంద్రయ్య, సీనియర్ ప్లేయర్ ఎస్.సల్మాన్‌బాష, వీరేష్ యాదవ్, నరేష్‌బాబు పాల్గొన్నారు.

గడ్డివాములు దగ్ధం

విశాలాంధ్ర-హొళగుంద : మండల కేంద్రమైన హొళగుందలో ఆదివారం రైతు పీ గిరిమల్లెకు చెందిన రెండు గడ్డివాములు ఆకస్మికంగా నిప్పు అంటుకొని పూర్తిగా కాలి బూడిద అయ్యాయని అగ్నిమాపక అధికారులు ఉదయ్‌కుమార్ భాష తెలిపారు. ఆకస్మికంగా నిప్పు అంటుకొని గడ్డివాము పూర్తిగా దగ్ధం కావడంతో 30 వేల రూపాయల ఆస్తి నష్టం జరిగిందని తెలిపారు. ఆలూరు అగ్నిపాపక కేంద్రానికి సమాచారం అందించడంతో హుటాహుటిన వచ్చిన అగ్నిమాపక యంత్రం మంటలను ఆర్పడంతో పెద్ద ప్రమాదం తప్పింది సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని రైతుకు ఆర్థిక సహాయం అందించాలని ప్రజలు డిమాండ్ చేశారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : 2023 నూతన సంవత్సర శుభాకాంక్షలు

తెలపడానికి నాలుగు మండలాల నుంచి పాణ్యం శాసనసభలు కాటసాని రాంభూపాల్ రెడ్డికి శుభాకాంక్షలు వైఎస్ఆర్సిపి నాయకులు 2023 వ సంవత్సరం నూతన సంవత్సర శుభాకాంక్షలు నాలుగు మండలాల నుంచి పెద్ద ఎత్తున ఆదివారం తరలివచ్చి పాణ్యం శాసనసభలు కాటసాని రాంభూపాల్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తెలపడానికి వచ్చిన వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అధికారులు అనధికారులు తదితరులు పెద్ద ఎత్తున వచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయని వారు తెలిపారు. 2023 సంవత్సరం కూడా ప్రతి ఒక్కరూ మంచి ఆరోగ్యంగా ఉండాలని వారు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. శుభాకాంక్షలు తెలపడానికి వచ్చిన వైఎస్ఆర్సిపి మండల నాయకులు అలా ప్రభాకర్ రెడ్డి, పెద్దటేకూరు హనుమంత రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ సిద్ధి రెడ్డి రేణుక, చిన్నటేకూరు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కర్నూలు లీగల్ : కర్నూల్ నగరంలో మాధవి నగర్ స్వగృహంలో నాలుగు మండలాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి ఆదివారం నంద్యాల పార్లమెంటు జిల్లా అధ్యక్షుడు గౌరు వెంకట్ రెడ్డి, పాణ్యం నియోజకవర్గ టిడిపి మాజీ శాసనసభ్యురాలు గౌరు చరిత రెడ్డి 2023 నూతన సంవత్సర శుభాకాంక్షలు వివిధ నాలుగు మండలాల్లో పెద్ద ఎత్తున తరలివచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా గౌరుదంపతులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ 2023 వ సంవత్సరం సుఖశాంతులతో ఉండాలని వారు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు ఈ కలిసిన వారిలో టిడిపి ఉలిందకొండ యుద్ధం రమణ, నంద్యాల పార్లమెంటు మహిళా జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ, కాసాని మహేష్ గౌడు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి, ప్రభాకర్ యాదవ్, చిన్న వెంకటస్వామి, టిడిపి కల్లూరు మండల కన్వీనర్ రామాంజనేయులు, పెద్దపాడు మాజీ సర్పంచ్ కళాధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కోడుమూరు : 2023 నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరు పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త,కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డిని ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు,అభిమానులు ఘనంగా సన్మానించారు. జనవరి 1ఆదివారం ఉదయం పట్టణంలోని స్థానిక ఎమ్మిగనూరు రోడ్డులో కోట్ల హర్ష కార్యాలయం వద్ద జెడ్పిటిసి రఘునాథరెడ్డి,సొసైటీ కన్వీనర్ కృష్ణారెడ్డి తదితరుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గూడూరు,సి.బెళగల్, దేవన కొండ, గోనెగండ్ల,కర్నూలు రూరల్ తదితర మండలాల నుంచి ఆయా గ్రామాల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున కోడుమూరు పట్టణానికి చేరుకొని కోట్ల హర్షను దుశ్శాలువ,పూలమాలలు,నోటు పుస్తకాలు పెన్నులు,బొకేలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.నియోజకవర్గానికి చెందిన ఒక అభిమాని కోట్ల హర్షకు క్రేన్

సహాయంతో భారీ గజమాలను వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు కోట్ల హర్ష చేతులమీదుగా న్యూ ఇయర్ కేకు కేకులు కట్ చేయించి అభిమానులకు పంచిపెట్టారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా కోట్ల హర్ష కార్యాలయం వద్ద ఉదయం 8:30 నుంచి సాయంత్రం వరకు అభిమానుల కోలాహలం నెలకొంది. పుట్ట పర్తి సిఐ శ్యామ్ రావు,కోడుమూరు ఎస్సై విష్ణునారాయణ,గూడూరు మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు,ఈశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ప్రవీణ్, రమేష్ నాయుడు, జీతూరి ప్రసాద్, కళ్యాణ్,శివరాముడు,నాగార్జున, రాఘవేంద్ర,వార్డు సభ్యులు ఆకుల రవీంద్రనాథ్,విష్ణుదాస్,మండల స్థాయి అధికారులు,ప్రజాసం ఘాల నాయకులు, వ్యాపారవేత్తలు,రియల్ ఎస్టేట్ వ్యాపారులు,కోట్ల హర్ష యూత్ సభ్యులు,వైయస్సార్సీపిపార్టీనాయకులుకార్యకర్తలుఅభిమానులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ఆలూరు : నియోజకవర్గ వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు ఆదివారం అంబరాన్నంటాయి. 2022కు వీడ్కోలు పలుకుతూ 2023కు స్వాగతం పలుకుతూ యువత రోడ్లపై కేరింతలు పెట్టారు. రోడ్లపై బాణాసంచా, కేకులు కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. హ్యాపీ న్యూ ఇయర్ అంటూ రోడ్లపై యువత కేరింతలు పెట్టారు. ఆలూరు టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ కార్యకర్తల మధ్య కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు కమిటీ టిడిపి రాష్ట్ర కార్యదర్శి నారాయణరెడ్డి, తెలుగు మహిళా రాష్ట్ర కార్యదర్శి సులక్షణారెడ్డి, మాజీ జెడ్పిటిసి మీనాక్షి నాయుడు, మండలాల కన్వీనర్లు అశోక్, పరమారెడ్డి, వీరభద్ర గౌడ్, సర్పంచ్ అరుణదేవి,టిడిపినాయకులు,కిషోర్,మాజీ ఎంపీపీ రామ్నాథ్ యాదవ్, మాజీ డైరెక్టర్ కృష్ణ యాదవ్, ఆస్పరి మాజీ కన్వీనర్ ఎస్ తిమ్మన్న, మల్లికార్జున, సుదర్శనం, జిల్లా నాయకులు నరసప్ప, నాగరాజు, సురేంద్ర, కొమ్ము రామాంజని, పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్ మసాలా జగన్ లు పాల్గొన్నారు

విశాలాంధ్ర - నందవరం : ఈ నూతన సంవత్సరం2023లో నందవరం మండల ప్రజలు యువత సుఖసంతోషాలతో ఉండాలని దేశాయ్ నెట్వర్క్ అధినేత దేశాయ్ గురురాజరావు అన్నారు. ఆదివారం నందవరం లో దేశాయ్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా దేశాయ్ యూత్ అసోసియేషన్ నాయకులు గజమాలతో దేశాయ్ గురురాజరావును సన్మానించి ,బొకేలు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా దేశాయ్ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం యువత ఎలాంటి చెడు అలవాట్లు అలవర్చుకోకుండా స్వశక్తితో ఎదగాలని యువతకు సూచించారు. ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారో గ్యాలతో ఉండాలని అన్నారు. అలాగే నందవరంలో స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ మహేష్ కుమార్ కు నాయకులు ప్రజలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు దేశాయ్ మాధవరావు స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి పార్టీ నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.

విశాలాంధ్ర-హొళగుంద : మండలంలో ఆదివారం జనవరి 1 2023 వ నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగింది. వైకాపా టిడిపి కాంగ్రెస్

సిపిఐ సిపిఎం ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు వారి అధినేతలకు పూలమాలలు వేసి స్వీట్లు పంపిణీ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రజలందరికీ సుఖసంతోషాలు కలిగించాలని వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ బి వీరభద్ర గౌడ్ తనయుడు బి గిరి మల్లేష్ గౌడ్ కోరారు నూతన సంవత్సరం సందర్భంగా దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామి హొళగుంద సిద్దేశ్వర స్వామి ఎల్లార్తి షేక్షావలి శేషావలి దర్గాలు భక్తులు ప్రజలతో కిటకిటలాడాయి విద్యార్థులు ఉపాధ్యాయులకు స్వీట్లు పంచి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

సిద్దేశ్వర ఆలయంలో కొనసాగుతున్న ధనుర్మాస పూజలు

విశాలాంధ్ర-హొళగుంద : హొళగుంద సిద్దేశ్వర స్వామి ఆలయంలో నెలపాటు జరిగే ధనుర్మాస పూజలు కొనసాగుతున్నాయి గ్రామ పురోహితుడు రేణుక రాధ్య స్వామి ఆధ్వర్యంలో ధనుర్మాస పూజలు జరుగుతున్నాయి. స్వామివారికి తెల్లవారుజామున నాలుగు గంటలకు ఆలయ ధర్మకర్త రాజా పంపన గౌడ్ ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. పూజారులు భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి ధనుర్మాస పూజలు సందర్భంగా ఆలయాన్ని ఆలయ ధర్మకర్త పంపనగౌడ్ ఆధ్వర్యంలో అన్ని హంగులతో ముస్తాబు చేశారు. జనవరి 14 తేదీ వరకు ధనుర్మాస పూజలు కొనసాగుతున్నాయని ఆలయ ధర్మకర్త రాజా పంపనగౌడ్ తెలిపారు. రాత్రిభజన పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.